నాలుగేళ్ల పాలన ఒక చరిత్ర

- వైఎస్సార్ సీపీ ఉత్తర సమన్వయకర్త కె.కె.రాజు
- పేదలకు చీరలు అందజేత


14వ వార్డు బాలయ్యశాస్త్రి లేఅవుట్‌లో కేక్ కట్ చేస్తున్న కార్పొరేటర్ అనిల్‌కుమార్ రాజు


విద్యార్థులకు కిట్లు అందజేస్తున్న మేయర్ హరివెంకట కుమారి


వైఎస్సార్ సీపీ ఉత్తర నియోజకవర్గ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న నెడ్‌క్యాప్ చైర్మన్ కె.కె.రాజు

తాటిచెట్లపాలెం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పగ్గాలు చేపట్టి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా మంగళవారం ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, నెడ్‌క్యాప్ చైర్మన్ కె.కె.రాజు ఆధ్వర్యంలో తాటిచెట్లపాలెం దరి ఏఎస్ఆర్ నగర్‌లో వేడుకలు జరిగాయి. వార్డు కార్పొరేటర్, జీవీఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కంపా హనోకు, వార్డు అధ్యక్షుడు పైడి రమణ, కాలనీ వాసులతో కలిసి ఆయన కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా కె.కె.రాజు మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో చేపట్టని సంక్షేమ పథకాలను ప్రజల కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టారని తెలిపారు. పైరవీలకు తావు లేకుండా, లంచాలకు ఆస్కారం లేకుండా ప్రభుత్వ పథకాలను నేరుగా పేదలకే అందజేస్తున్న గొప్ప వ్యక్తి సీఎం జగన్ అని కొనియాడారు. ఈ నాలుగేళ్లలో రెండు సంవత్సరాలు కరోనా విజృంభించినా కూడా.. ఏ మాత్రం వెనుకాడకుండా లబ్ధిదారుల సంక్షేమ ఫలాలు అందించారని గుర్తు చేశారు. ఆయన పాలన ఓ చరిత్ర అని.. వచ్చే ఎన్నికల్లో ఆయన్ని మళ్లీ ముఖ్యమంత్రి చేయాలని పిలుపునిచ్చారు. కంపా హనోకు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి, పేదల హృదయాల్లో సుస్థిరస్థానం సంపాదించుకున్నారని తెలిపారు. అనంతరం మహిళలకు కె.కె.రాజు చేతులమీదుగా చీరలు పంపిణీ చేశారు. 14వ వార్డు కార్పొరేటర్ కె.అనిల్‌కుమార్ రాజు, వార్డు ఇన్‌చార్జి, మాజీ కార్పొరేటర్ కె.వెంగళరావు, వార్డు నాయకులు జి.హరి పట్నాయక్, ఆదిలక్ష్మి, నేపాల్ శ్రీను, సన్యాసప్పలనాయుడు, సన్నీ, దుర్గా, చింతల బాబూరావు, ఎన్.సతీష్ తదితరులు పాల్గొన్నారు.

గొప్ప ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

సీతమ్మధార: బాలయ్యశాస్త్రి లే అవుట్‌లోని వైఎస్సార్ సీపీ ఉత్తర నియోజకవర్గ కార్యాలయంలో మంగళవారం నెడ్‌క్యాప్ చైర్మన్, ఉత్తర సమన్వయకర్త కె.కె.రాజు పార్టీ శ్రేణుల మధ్య కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు ముందు ఇచ్చిన హామీల్లో 98.5 శాతం అమలు చేసిన గొప్ప ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని కొనియాడారు. వచ్చే ఎన్నికల్లో ఓటమి భయంతోనే ప్రతిపక్షాలు లేనిపోని విమర్శలు చేస్తున్నాయని ఆరోపించారు. డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, డిప్యూటీ ఫ్లోర్‌లీడర్లు కంపా హనోకు, అల్లు శంకరరావు, స్టాండింగ్ కమిటీ మెంబర్ సారిపల్లి గోవింద్, కార్పొరేటర్లు కె.అనిల్ కుమార్ రాజు, సాడి పద్మారెడ్డి, ఆళ్ల లీలావతి, పి.ఉషశ్రీ, కంటి పాము కామేశ్వరి, రెయ్యి వెంకటరమణ, వి.ప్రసాద్, కో–ఆప్షన్ సభ్యుడు సేనాపతి అప్పారావు, మాజీ కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

14వ వార్డులో...

జీవీఎంసీ 14వ వార్డులోని పార్టీ కార్యాలయంలో కార్పొరేటర్ అనిల్‌కుమార్‌రాజు కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులకు పంచిపెట్టారు. వార్డు అధ్యక్షుడు నీలి రవి, యువజన విభాగం మాజీ అధ్యక్షుడు సునీల్ కుమార్, పాండ్రంగి నాయుడు, బి.గోవింద్, వసంతల అప్పారావు, కె.చిన్నా, సూర్య, చందు, కనకరాజు, కృప, గణేష్, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కిట్లు పంపిణీ

మద్రిపాలెం: శ్రీ సింహాద్రి అప్పన్న ప్రచార సమాఖ్య ఆధ్వర్యంలో ప్రభుత్వ బాలుర వసతిగృహంలో మంగళవారం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ గొలగాని హరివెంకట కుమారి విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి, వారికి కిట్లు పంపిణీ చేశారు. సమాఖ్య వ్యవస్థాపకుడు సనపల నారాయణస్వామి, వైఎస్సార్ సీపీ నేత గొలగాని శ్రీనివాసరావు, జి.వి.రమణ, కిరసాని రామదాస్, ఎం.అబ్రహం, పాతపట్నం రామ్మోహనరావు, టి.వెంకటరమణ, ఎస్.రవీంద్ర కుమార్, వసతిగృహం డిప్యూటీ డైరెక్టర్ రమణ, సిబ్బంది పాల్గొన్నారు.

క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం అందజేత


పౌష్టికాహార కిట్లు అందజేస్తున్న డీఎంహెచ్‌వో జగదీశ్వరరావు

మహారాణిపేట: ప్రధానమంత్రి టి.బి.ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా క్షయ వ్యాధిగ్రస్తులకు డీఎంహెచ్‌వో పి.జగదీశ్వరరావు పౌషకాహార కిట్లు పంపిణీ చేశారు. రేసవానిపాలెంలోని క్షయ వ్యాధి నియంత్రణ కార్యాలయంలో మంగళవారం ఈ కార్యక్రమం జరిగింది. అరబిందో ఫార్మా, ఫార్మజెల్ కంపెనీ వారి సహకారంతో జిల్లాలో 9 టి.బి.కేంద్రాల ద్వారా 514 మంది క్షయ రోగులకు పోషకాహారం అందజేసినట్లు డీఎంహెచ్‌వో తెలిపారు. ఈ కిట్‌లో కిలో కంది పప్పు, కిలో రాగి పిండి, అర కిలో పల్లీలు, లీటర్ వంట నూనె, 300 గ్రాముల ప్రొటీన్ పౌడర్, 15 గుడ్లు ఉంటాయన్నారు. పౌష్టికాహారంతో పాటు మందులు క్రమం తప్పకుండా వాడాలని రోగులకు సూచించారు. జిల్లా క్షయ వ్యాధి నివారణ అధికారి పూర్ణేంద్రబాబు, వైద్యులు సత్యవేణి, బి.ఉమావతి, జిల్లా మీడియా విస్తరణ అధికారి బి.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

క్లుప్తంగా

పుడమిని కాపాడుకుందాం


వేసవి శిక్షణ శిబిరంలో పాల్గొన్న విద్యార్థులతో జేవీ రత్నం

సీతమ్మధార: పుడమిని కాపాడుకునేందుకు అందరం కలిసి కృషి చేద్దామని గ్రీన్‌క్లైమేట్ టీం వ్యవస్థాపక కార్యదర్శి జె.వి.రత్నం పిలుపునిచ్చారు. సీతమ్మధారలో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంప్‌ను మంగళవారం ఆయన సందర్శించారు. మిషన్ లైఫ్‌లో భాగంగా ప్రతి ఒక్కరూ పర్యావరణహితంగా జీవించాలని కోరారు. గ్రీన్ వలంటీర్ కిరణ్మయి మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి గ్రీన్ వలంటీర్‌గా మారి ప్రకృతి వనరుల పరిరక్షణకు కృషి చేయాలన్నారు.

డివైడర్ నిర్మించాలని వినతి


డివైడర్ నిర్మించకుండా వదిలేసిన చిన్నూరు రోడ్

సీతంపేట: జీవీఎంసీ 26వ వార్డు అక్కయ్యపాలెం మహారాణిపార్లర్ ఎదురుగా ఉన్న చిన్నూరు 80 అడుగుల రోడ్ మధ్యలో డివైడర్ నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు. గతంలో ఈ రోడ్డు విస్తరణ చేపట్టి.. రోడ్ మధ్యలో వీధి దీపాలు ఏర్పాటు చేశారు. కానీ డివైడర్ నిర్మించకుండా వదిలేశారు. దీంతో వాహన చోదకులు ఇష్టానుసారంగా ప్రయాణించడం, చిరు వ్యాపార దుకాణాల వద్ద రద్దీ, వాహనాలు నిలిపివేయడంతో రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి డివైడర్ నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు.

మర్యాదపూర్వక కలయిక


దత్తాత్రేయకు జ్ఞాపిక అందజేస్తున్న వంశీ

మద్రిపాలెం: బీజేపీ యువ మోర్చా జాతీయ కార్యనిర్వాహక సభ్యుడు వంశీ యాదవ్ బిహార్ బీజేపీ యువజన విభాగం కో–ఇన్‌చార్జిగా నియమితులయ్యారు. ఈ మేరకు ఆయన మంగళవారం హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయను మర్యాదపూర్వకంగా కలిసి జ్ఞాపిక అందజేశారు. అనంతరం వారు పలు అంశాలపై చర్చించారు.

ఘనంగా పైడితల్లి పండగ


అమ్మవారికి పూజలు చేస్తున్న భక్తులు

మద్రిపాలెం: జీవీఎంసీ 51వ వార్డు మహత్‌కాలనీలో కొలువైన పైడితల్లి అమ్మవారి పండగ మంగళవారం ఘనంగా జరిగింది. తెల్లవారుజాము నుంచే అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పండగ కారణంగా కాలనీలో సందడి వాతావరణం నెలకొంది. కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేపట్టారు. జై భీమ్ సేవా సంఘం, ఆలయ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

కనక మహాలక్ష్మికి అష్టదళ పద్మారాధన

దాబాగార్డెన్స్: బురుజుపేటలో వెలసిన కనక మహాలక్ష్మి దేవస్థానంలో మంగళవారం 108 స్వర్ణ పుష్పాలతో అష్టదళ పద్మారాధన నిర్వహించారు. ఉదయం 7 నుంచి 8 గంటల వరకు నిర్వహించిన ఈ పూజలో పలువురు ఉభయదాతలు పాల్గొన్నారు. ఈవో కె.శిరీష, ధర్మకర్తల మండలి చైర్‌పర్సన్ కొల్లి సింహాచలం, ఏఈవో కె.తిరుమలేశ్వరరావు పాల్గొన్నారు.

1న సహస్ర తులసిపూజ

కనక మహాలక్ష్మి దేవస్థానంలో జూన్ 1న సహస్ర తులసిపూజ నిర్వహించనున్నామని ఈవో కె.శిరీష తెలిపారు.

సమస్యలు పరిష్కరించాలని రక్తదానం


రక్తదానం చేస్తున్న ఓలా, ఉబర్ డ్రైవర్లు

దాబాగార్డెన్స్: ఓలా, ఉబర్ డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం రక్తదానం చేశారు. సిటు 54వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నగరంలోని డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో 120 మంది ఓలా, ఉబర్ డ్రైవర్లు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ రాజారత్నం మాట్లాడుతూ రక్తదానం చేయడం అభినందించదగ్గ విషయమన్నారు. కారు డ్రైవర్లు ఐక్యంగా మంచి సేవా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. విశాఖ క్యాబ్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు బి.జగన్ మాట్లాడుతూ ఓలా,ఉబర్ యాప్‌లో లింక్ అయి 2,500 మంది కార్మికులు జీవనం సాగిస్తున్నారన్నారు. అయితే పెట్రోలు, కారు ఇన్సూరెన్స్, అన్ని రకాల మెయింట్‌నెన్స్‌లు డ్రైవరే పెట్టుకుంటున్నప్పటికీ, వచ్చిన ఆదాయంలో 30 శాతం వరకు కమిషన్ నిర్వాహకులు తీసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు సీహెచ్ శ్రీనివాసరావు, కార్యదర్శి శ్రీరాములు, కార్యవర్గ సభ్యులు పోలినాయుడు, శరత్, ఎస్.అబ్బాయి, కృష్ణ, నాయుడు, మురళి, గోపి, ఆనంద్, లక్ష్మీనారాయణ, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

అంబికాబాగ్ రామాలయంలో బ్రహ్మోత్సవాలు ప్రారంభం


వార్షిక బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఈవో శిరీష, ధర్మకర్తల మండలి చైర్‌పర్సన్ కొల్లి సింహాచలం


ప్రత్యేక అలంకరణలో విశ్వేశ్వర స్వామి

దాబాగార్డెన్స్: కనకమహాలక్ష్మి దత్తత దేవాలయం అంబికాబాగ్ సీతారామచంద్రస్వామి ఆలయంలో స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు మంగళవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. సాయంత్రం 6.30 గంటలకు విష్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం, రక్షాబంధనం, అగ్ని ప్రతిష్టాపనతో అంకురార్పణ చేశారు. ధ్వజారోహణ చేశారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి కె. శిరీష, ధర్మకర్తల మండలి చైర్‌పర్సన్ కొల్లి సింహాచలం, ధర్మకర్తలు వెంకటరత్నం, అనురాధ, ఏఈవో కె.తిరుమలేశ్వరరావు, పర్యవేక్షకుడు టి.తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు కల్యాణోత్సవం..

వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం విశేష హోమాల అనంతరం ఉదయం 10.30 గంటలకు స్వామి కల్యాణోత్సవం వైభవంగా జరిపించనున్నారు.

సత్యదేవుని ఆలయంలో..

ఇసుకకొండపై వెలసిన రమా సహిత సత్యనారాయణ స్వామి ఆలయంలో వార్షిక దివ్య కల్యాణోత్సవాలు మంగళవారం సాయంత్రం 6 గంటలకు ప్రారంభమయ్యాయి. ఆలయ కార్యనిర్వహణాధికారి బుద్ద నాగజగదీష్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఉత్సవాల్లో భాగంగా బుధవారం సాయంత్రం 7 గంటలకు స్వామి దివ్య తిరు కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించనున్నారు.

పోర్టు వెంకన్న ఆలయంలో ..

పోర్టు ఏరియా శృంగమణి పర్వతంపై వెలసిన వేంకటేశ్వరస్వామి తిరు కల్యాణోత్సవాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా బుధవారం సాయంత్రం 6.30 గంటలకు స్వామి కల్యాణోత్సవం జరిపించనున్నారు.

నేడు విశ్వేశ్వరస్వామి కల్యాణం

సూర్యాబాగ్ మెయిన్‌రోడ్డులోని విశ్వేశ్వరస్వామి ఆలయంలో ఈ నెల 31 నుంచి వార్షిక కల్యాణ మహోత్సవాలు పెద్ద ఎత్తున నిర్వహించనున్నారు. బుధవారం రాత్రి 8.05 గంటలకు ఆలయంలో వేంచేసియున్న పరమశివశర్మన్ ముని మనుమడు మహనటేశ్వరవర్మన్ కుమారుడు విశ్వేశ్వరస్వామికి, మహమేరోర్న శర్మన్ ముని మనమరాలు, మందార చల శర్మన్ మనుమరాలు బాల త్రిపురసుందరికి ఆలయ ప్రాంగణంలో పరిణయం జరిపించనున్నారు.

కార్మికుల ఐక్యతే సీఐటీయూ లక్ష్యం


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ ఎంవీఎస్ శర్మ

అల్లిపురం: కార్మికులను ఐక్య పరచడమే సీఐటీయూ ప్రధాన లక్ష్యమని మాజీ ఎమ్మెల్సీ ఎంవీఎస్ శర్మ అన్నారు. సీఐటీయూ 54వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా డాబాగార్డెన్స్‌లోని అల్లూరి విజ్ఞాన కేంద్రంలో యూనియన్ ఉపాధ్యక్షుడు కె.ఎం.కుమార్ మంగళం అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శర్మ మాట్లాడుతూ 1970 నుంచి ఈనాటి వరకు కార్మికుల కోసం సిటు పోరాడుతూనే ఉందన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా 830 రోజులుగా చేస్తున్న పోరాటమే ఇందుకు సాక్ష్యమన్నారు. విశాఖ నగరంలో సుమారు 3 లక్షల మంది కార్మికులు ఉండగా సీఐటీయూలో కేవలం 40 వేల మంది మాత్రమే సభ్యులుగా ఉన్నారన్నారు. కనీసం లక్ష మంది సభ్యులుంటే మనం శాసించే స్థాయికి చేరుతామన్నారు. కార్మికులందరినీ ఏకతాటిపైకి తీసుకురావడానికి అంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వెంకటరెడ్డి, మణి, ఆర్.కె.ఎస్.వి.కుమార్ పాల్గొన్నారు.

దాబాగార్డెన్స్: సిటూ 54వ ఆవిర్భావ దినోత్సవం మంగళవారం నగరంలోని జగదాంబ జంక్షన్ సమీపాన గల కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. సిటు రాష్ట్ర కమిటీ సభ్యుడు పి.వెంకట్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కేఎస్‌వీ కుమార్, పలువురు నాయకులు పాల్గొని పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులు అనేక పోరాటాలు, త్యాగాలు చేసి సాధించిన 44 చట్టాలను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 4 లేబర్ కోడ్‌లుగా మార్చిందని, దీంతో సమ్మె చేసే హక్కు, బేరసారాలు ఆడే హక్కు, సంఘం పెట్టుకునే హక్కు కూడా హరించారన్నారు. కార్పొరేట్ శక్తులకు ప్రభుత్వరంగ పరిశ్రమలను దోచిపెట్టడానికి బీజేపీ పూనుకుందని ఆరోపించారు. కోట్లాది మంది కార్మికులు పని భద్రత కోల్పోయారని తెలిపారు. కనీస వేతనం రూ.26 వేలకు తక్కువ కాకుండా చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని డిమాండ్ చేశారు.

ఆరోగ్య కేంద్రంలో ఆకతాయిల ఆగడాలు

- ఇదేంటని అడిగిన సిబ్బందికి బెదిరింపులు
- మందుబాబులకు అడ్డాగా వైద్యాలయం
- చర్యలు చేపట్టాలని సిబ్బంది వేడుకలు


ఆరోగ్య కేంద్రంలో ధ్వంసమైన కిటికీలు



కప్పరాడ వైఎస్సార్ పట్టణ కేంద్రం


ఆరోగ్య కేంద్రం మేడపై మందుబాబులు వదిలేసిన సీసాలు

కంచరపాలెం: జీవీఎంసీ 46, 47 వార్డులకు సంబంధించి ఏర్పాటు చేసిన కప్పరాడ వైఎస్సార్ పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని ముందు బాబులు అడ్డాగా చేసుకుని చెలరేగిపోతున్నారు. ఆరోగ్య కేంద్రం ఆవరణలో అక్రమ పార్కింగ్‌తో పాటు ఆకతాయిల ఆగడాలు పెచ్చుమీరుతున్నాయి. ఈ ఆరోగ్య కేంద్రాన్ని ఆసరాగా చేసుకుని సాయంత్రం నుంచి తెల్లవారుజాము వరకు మద్యం సేవిస్తూ.. సిట్టింగ్ సెంటర్‌గా మార్చుకుంటున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఉదయం సిబ్బంది వచ్చే సరికి ఆరోగ్య కేంద్రం ఆవరణలో మందుబాటిళ్లు, గంజాయి గొట్టాలు కనిపిస్తున్నాయి. ఈ విషయాన్ని స్థానిక కార్పొరేటర్, పోలీసులకు ఫిర్యాదులు ఫలితం కనిపించడం లేదని వాపోతున్నారు. ఇటీవల సిబ్బందిపై రౌడీయిజం చేసిన ఘటనలు కూడా చోటు చేసుకున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

చర్యలు శూన్యం

కప్పరాడ ప్రాంతంలోని ఆరోగ్య కేంద్రం పరిసరాల్లో అసాంఘిక కార్యకలాపాలు చోటుచేసుకుంటున్నాయి. మందుబాబుల వల్ల చాలా ఇబ్బందులు పడుతున్నాం. పోలీసులు నిఘా పెంచకపోతే పోరాటం చేస్తాం. వెంటనే అధికారులు చర్యలు చేపట్టాలి.

– పి.శ్రావణికుమారి, కప్పరాడ, కంచరపాలెం

అధికారుల దృష్టికి తీసుకెళ్లాం



ఆరోగ్య కేంద్రం వద్ద అసాంఘిక కార్యకలాపాలపై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేశాం. మందుబాబుల ఆగడాలతో సిబ్బంది విధులు నిర్వర్తించేందుకు భయాందోళన చెందుతున్నారు. ఇదేంటని అడుగుతున్న సిబ్బందిపై ఆకతాయిలు బెదిరింపులకు దిగుతున్నారు. పోలీస్ ఉన్నతాధికారులు తగిన చర్యలు చేపట్టాలి.

– సనపల రాజేంద్ర, వైద్యాధికారి

యోగసిద్ధాంజనేయుడికి సింధూర అర్చన



మురళీనగర్: జాతీయ రహదారి సూర్యానగర్–1లో వెలసిన యోగసిద్ధాంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు జరిగాయి. ప్రధానార్చకుడు శ్రీకాంత్ ఆచార్యుల ఆధ్వర్యంలో స్వామికి సింధూర అర్చన చేశారు. ఈ సందర్భంగా భక్తులు సామూహిక సుందరకాండ పారాయణం పఠించారు. స్వామిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. ఆలయ వ్యవస్థాపకుడు పి.సుబ్బరాజు, యశోద దంపతులు, ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త ఎం.వి.రాజశేఖర్ పాల్గొన్నారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు.

బాటసారులకు మజ్జిగ పంపిణీ


బాటసారులకు మజ్జిగ ప్యాకెట్లు అందిస్తున్న మహిళా వాకర్స్ సభ్యులు

మురళీనగర్: మహిళా వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో మురళీనగర్ వర్మ కాంప్లెక్స్ వద్ద మంగళవారం దాహార్తులకు మజ్జిగ, పుచ్చకాయల ముక్కలను అందజేశారు. క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు ఎం.శేషామణి, సనపల పుష్ప ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్–101 గవర్నర్ ఉప్పలపాటి శుభ పాల్గొన్నారు. 300 మందికి మజ్జిగ ప్యాకెట్లు, ఖర్బూజా ముక్కలను అందించారు. క్లబ్ చేస్తున్న సేవలను ఆమె కొనియాడారు. భవిష్యత్‌లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.

క్లబ్ ప్రతినిధులు అనురాధ, పూర్వ అధ్యక్షురాలు డి.శిరీష, పుష్పలత, సుభాషిణి, సంయుక్త కార్యదర్శి జయశ్రీ ఆర్థిక సహాయంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం క్లబ్ అధ్యక్షురాలు శేషామణి, డిస్ట్రిక్ట్–101 గవర్నర్ ఉప్పలపాటి శుభను అనూస్ షోరూం ప్రతినిధులు సత్కరించారు. కార్యక్రమంలో పూర్వ అధ్యక్షులు కె.మాధవి, శిరీష, ఉపాధ్యక్షులు సి.హెచ్ వరలక్ష్మి, ఓం వాకర్స్ అధ్యక్షురాలు వి.ప్రమీల పాల్గొన్నారు.


కొనసాగుతున్న వేసవి శిబిరాలు


చెస్‌లో శిక్షణ పొందుతున్న విద్యార్థులు

మురళీనగర్: మురళీనగర్‌లో వివిధ సంస్థలు నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరాలు విజయవంతంగా కొనసాగుతున్నాయి. వాకర్స్ పార్కులో వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చెస్ క్రీడా శిక్షణకు విశేష స్పందన లభిస్తోంది. 9వ రోజైన మంగళవారం నిర్వహించిన శిక్షణకు సుమారు 40 మంది విద్యార్థులు హాజరయ్యారు. కోచ్ ఉమాపతి విద్యార్థులకు కోట రక్షణకు సంబంధించిన మెళకువలను నేర్పించారు. వాకర్స్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు పల్లా చంద్రమౌళి, లంకా వెంకట సుధాకర్ ఏర్పాట్లను పర్యవేక్షించారు. మురళీనగర్ గ్రంథాలయంలో విద్యార్థులకు పొడుపు కథలు, కథల పుస్తకాల పఠనం నిర్వహించారు. గ్రంథాలయాధికారి వై.పద్మజ, ఆదారి రాధ, బి.రఘు పాల్గొన్నారు.

కొత్త రూ.50 వెండి నాణెం

- సొంతం చేసుకున్న అల్లిపురం యువకుడు


రూ.50 వెండి నాణెం, సేకరణకర్త దాసు ఆదినారాయణమూర్తి (అనిల్)

అల్లిపురం : దేశంలో పులుల సంరక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ప్రాజెక్టు 50 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఇటీవల భారత ప్రభుత్వం, పులి ముఖంతో రూ. 50 వెండి నాణెం విడుదల చేసింది. ఆ వెండి నాణేన్ని అల్లిపురానికి చెందిన వాసవీ క్లబ్ సభ్యుడు దాసు ఆదినారాయణమూర్తి (అనిల్) సొంతం చేసుకున్నాడు. అనిల్‌కు దేశ విదేశీ నాణేలు, నోట్ల సేకరణపై ఆసక్తితో దీనిని సేకరించినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన రూ.75 నాణెం కూడా త్వరలోనే రానుందని ఆయన తెలిపారు. నాణేల సేకరణ అభిరుచిగా మార్చుకున్న అనిల్‌ను వాసవీ క్లబ్ అల్లిపురం అధ్యక్షుడు డీవీఎస్ఎన్ రాజు, కార్యదర్శి బీవీఎల్ కుమార్, కోశాధికారి పీవీఎస్ఆర్ గుప్తా తదితరులు అభినందించారు.